19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 16 మార్చి 2025 | పేజీలు : 8

## అత్యుత్తమ సాంకేతికతతో వినియోగదారులకు సేవలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 15 :** వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించడానికి సాంకేతికతను అందిపుచ్చుకుని, దానికి అనుగుణంగా మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ అసెట్ మ్యాపింగ్ ట్రాకింగ్ లో అన్ని 33కేవీ, 11కేవీ స్తంభాలకు యూనిక్ పోల్ నెంబర్ పెయింటింగ్ ప్రక్రియను చేపట్టామని, ఇప్పటి వరకు 33 కెవి పోల్ నంబరింగ్ 41 ఫీడర్స్ పూర్తి అయ్యాయని, 11 కెవి పోల్ నంబరింగ్ 61 ఫీడర్స్ పూర్తి చేశామని తెలిపారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఆ పోల్ నెంబర్ ద్వారా అక్కడి లొకేషన్ మ్యాపింగ్ తెలుసుకొని వెంటనే అక్కడికి వెళ్లి సమస్యను త్వరిత గతిన పరిష్కరించవచ్చునన్నారు. దీని ద్వారా అంతరాయాల సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. యూనిక్ పోల్ నంబరింగ్ వలన 33కేవీ,11కేవీ విద్యుత్ లైన్ల క్రమబద్ధ నిర్వహణ, యూనిక్ పోల్ నంబర్లను ఉపయోగించి విద్యుత్ లైన్లు

2లో

## వైభవంగా ఉగ్ర నరసింహ డోలోత్సవం

- ◆ భక్తులతో కిటకిటలాడిన ధర్మపురి క్షేత్రం



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ, వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా శని వారం సాయంత్రం శ్రీ ఉగ్ర నారసింహుని తెప్పోత్సవ, డోలోత్స వాలను వైభవోపేతంగా నిర్వహించారు. సాయంత్రం క్షేత్ర సనాతన సాంప్రదాయ పద్దతిలో ఉగ్రనారసింహ స్వామి ప్రధానాలయం నుండి వేదమంత్రోచ్చాటనల, మంగళ వాద్యాలతో, భక్తజనం తోడు రాగా స్వామి ఉత్సవ మూర్తులను జయజయ ధ్వనాలతో ఊరేగించి, బ్రహ్మ పుష్కరిణి లోనికి కోనేరు ఉత్తర ద్వారం గుండా వేంచేపు చేయగా, అప్పటికే కోనేటిలో సోపానాలపై ఆసీనులై వేచియున్న భక్తజనం తమ ఇష్ట దైవాన్ని ఘనంగా స్వాగతించారు. అజ్ఞాత భక్తునిచే ప్రత్యేక నూతన నిర్మిత, బహూకృత హంస రూపు బల్లకట్టుపై స్వామిని ఆసీనులజేసి కోనేటి నీటిపై అయిదు ప్రదక్షిణలు నిర్వహించారు. బ్రహ్మ పుష్కరిణి సోపానాలపై నున్న భక్త జన సమూహం ప్రదక్షిణలను మెట్లపై నుండి అనుసరించారు.బుక్కా, గులాలు ఇత్యాది పూజా ద్రవ్యాలు ఉత్సవ మూర్తులపై చల్లి భక్తి శ్రద్దలతో కైమోడ్పులిడి ప్రార్థించారు.అనంతరం కోనేరు మధ్య భాగానగల వేదికపైనున్న భోగ మటపంలోని ఊయలలో స్వామి ని అసీనుల గావించి డోలోత్సవం విర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య భక్తులు ఇరుకైన మార్గం గుండా ప్రవేశించి మొక్కులు తీర్చుకున్నారు.స్వామిడోలు ఊగు చుండగా దర్శించిన భక్తులకు వేద పండితులు చతుర్వేద మంత్ర పఠనాల తో ఆశీస్సులు అంద చేశారు.జయ జయ ధ్వానాలు మిన్నంటగా,పూజా ద్రవ్యాలను చల్లి భక్తులు తమ ఇష్ట దైవాన్ని కొలిచారు.అర్చకులు శ్రీనివాసా చార్య, వంశీ, విజయ్, అరుణ్ లచే భక్తులు తులసీ కంకణాలను కట్టించు కున్నారు. ఆధ్యాత్మిక ప్రాసంగికులు, గాయకులు జగదీశ్ శర్మ నరసింహ శతక పద్యాలు వినిపించారు. దేవ స్థానం ఈఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వం లో, ట్రస్టు బోర్డు అధ్యక్షుడు జక్కు రవీందర్, సభ్యులు, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ నేతృత్వంలో

2లో

## విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- ◆ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 15 :** విద్యార్థులను తల్లి దండ్రులు, గురువులు ఆదర్శంగా తీర్చిదిద్దాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హై పాఠశాల హైస్కూల్లో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అలీంకో కార్పొరేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల విద్యార్థులకు జిల్లా విద్యా అధికారితో కలసిఉచిత పరికరాలను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అనేక పథకాలు ప్రవేశపెట్టిందని దానిలో భాగంగా ఈ పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. చిల్డ్రన్ స్పెషల్ నీడ్స్ స్కూల్లో చదువుతున్న అంగవైకల్యం వున్న విద్యార్థులకు ఆలింకా కార్పొరేషన్ ద్వారా సుమారు 10 లక్షల విలువైన పరికరాలను 120 మంది పిల్లలకు అందజేయడం జరిగిందన్నారు.మరో విడతలో ఇంకా ఎవరైతే డిసిబిలిటీ పిల్లలు చదువుతున్న విద్యార్థులు ఉంటారు వారందరి కూడా అందజేస్తామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గురువులు వారిని ఆదర్శంగా తీర్చిదిద్ది ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం జాబితాపూర్ గ్రామంలో ఉన్నత జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్ విద్య బోధన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా తీసుకున్న కొన్ని స్కూళ్లలో (ఆర్టిఫిషియల్ )కృత్రిమ బోధన ద్వారా స్కూల్లో ప్రారంభించు కోవడం జరిగిందన్నారు. ఇన్ని రోజులు టీచర్లు స్కూల్లలో వాళ్లు బోధన చేయడం ఎగ్జామ్స్ పెట్టడం తరగతి గదులు బోధించేవారు. ఆర్టిఫిషియల్ బోధన ద్వారా కంప్యూటర్ నైపుణ్యాలు నేర్చుకోవడం పిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో 21 స్కూళ్లలో ఏర్పడడం చేసుకోవడం జరిగిందని, ఎక్కడైతే స్కూల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరికరాలు అందుబాటులో ఉన్నాయో ఆ స్కూళ్లలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేయడం జరిగిందనన్నారు. దీంతో విద్యార్థుల్లో కంప్యూటర్ నైపుణ్యం పెరుగుతుందని ప్రైమరీ స్కూల్ పిల్లలు ఎలా చదువుతున్నారు వారికి ఎలా అర్థం అవుతుంది సబ్జెక్ట్ పరంగా ఇంగ్లీష్ గణితం

2లో

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సౌకర్యాలు

- ◆ పెద్దపూర్ బోనాల జాతరకు భారీ బందోబస్తు ఏర్పాటు
- ◆ జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, మార్చి 15 :** పెద్దపూర్ మల్లన్న జాతరకి వచ్చే భక్తులకు భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారుల ను ఆదేశించారు.ఆదివారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని పెద్దపూర్ గ్రామాల్లో జరిగే అతిపెద్ద బోనాల జాతరకు ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు పూర్తి చేయగా ఆలయ ప్రాంగణంతో పాటు గ్రామంలో విద్యుత్ దీపకాంతులతో అంగరంగ వైభవంగా అలంకరించారు. ఈ మేరకు బోనాల జాతరకు వచ్చే భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అలాగే ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శనివారం జిల్లా ఎస్పీ పోలీసులతో కలిసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జాతర ఏర్పాట్లను ట్రాఫిక్ నియంత్రణ,భద్రతా చర్యలు,పార్కింగ్ సౌకర్యాలు, అత్యవసర సేవలు,పోలీసు బందోబస్తు వంటి అంశాలపై అధికారుల నుంచి ఆరా తీశారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు పోలీసు సిబ్బందిని

2లో

## గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్టు

- ◆ నిందితుల వద్ద నుండి 450 గ్రాముల గంజాయి స్వాధీనం
- ◆ వివరాలు వెల్లడించిన మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డి




**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 15 :** గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్టు చేసి నిందితుల వద్ద నుండి 450 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. శనివారం మెట్పల్లి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని శాంతినగర్ లోని ఓ ఇంట్లో కొందరు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారని సమాచారం రావడంతో ఎస్ఐ కిరణ్ కుమార్, సిబ్బందితో కలసి దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో బీహర్కు చెందిన రూపేష్ కుమార్, సునీల్ కుమార్, చోటు కుమార్, సంతోష్ కుమార్లు గంజాయి సేవిస్తూ పట్టుబడ్డారని తెలిపారు. నిందితులు బీహర్ రాష్ట్రం నుండి గంజాయి తీసుక వచ్చి మెట్పల్లి, మల్లాపూర్ పరిసరా ప్రాంతాల్లో చిన్న చిన్న ప్యాకెట్లలో గంజాయి విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. నిందితుల వద్ద నుండి 450 గ్రాముల గంజాయి,ఓ వాహ నాన్ని, నాలుగు ఫోన్లను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. గంజాయి సేవిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందించిన యువకులకు సీఐ కృతజ్ఞ తలు తెలిపారు. గంజాయి సరఫరా చేస్తున్న, విక్రయిస్తున్న, సేవిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో మెట్పల్లి ఎస్ ఐ కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదే పరిష్కారం



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 15 :** వినియోగదారులు మోసాలకు గురైతే ఎలాంటి భయం లేకుండా కమిషన్ కు ఫిర్యాదు చేయాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.శనివారం సీనియర్ సిటీజేన్స్ మరియు ప్రజా బాంధవి వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాబాంధవి వినియోగదారుల సంఘం ముద్రించిన వినియోగ దారులకు పిలుపు అనే అవగాహన పుస్తకాలను హరి అశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారులకు అవగాహనే అస్త్రం అని పేర్కొన్నారు.కమిషన్ కార్యాలయంలో వినియోగదారులు లిఖిత పూర్వకంగా సంబంధించిన రశీదులతో ఫిర్యాదు చేస్తే న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాబాంధవి వినియోగదారుల సంఘం కార్యదర్శి దిండిగాల విఠల్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు రిటైర్డ్ తహశీల్దార్ పి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,సీనియర్ సిటీజేన్స్,వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఫలితాల్లో సత్తా చాటిన బీర్ పూర్ వాసి



**చురకలు విలేకరి, బీర్ పూర్, మార్చి 15 :** బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన చీర్నేని రాజశేఖర్ ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో 287 ర్యాంక్ సాధించడంతో గ్రామస్తులు రాజశేఖర్ ను అభినందించారు. గతంలో గ్రూప్ 3 ఫలితాల్లో 86 వ ర్యాంకు సాధించి ప్రస్తుతం ఆర్మూర్ డిగ్రీ కళాశాల లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. రాజశేఖర్ గతంలో రైల్వేలో, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలు చేశారు. రాజశేఖర్ గ్రూప్ 2 ఫలితాల్లో 287 ర్యాంకు సాధించడంతో తల్లి దండ్రులు చంద్రయ్య రాజవ్వలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సౌకర్యాలు



**మొదటి పేజీ తరువాయి...**ఏర్పాటు చేయాలని భద్రతా ఏర్పాట్లలో భాగంగా సీసీ కెమెరా పర్యవేక్షణ, ప్రత్యేక పోలీస్ బృందాలు, శాంతి భద్రతల పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు.భక్తుల భద్రత, సౌకర్యం కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారాని అన్నారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనిం చినా తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పి రాములు, కోరుట్ల సి.ఐ సురేష్ బాబు, ఎస్.ఐ శ్రీకాంత్, మేడిపల్లి ఎస్.ఐశ్యామ్‌రాజ్, కథలాపూర్ ఎస్. ఐ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఉగ్ర నరసింహా డోలోత్సవం

**మొదటి పేజీ తరువాయి...**ఏర్పాట్లు చేయగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నరసింహా రెడ్డి, ఎస్ ఐ ఉదయ్ కుమార్ నేతృత్వంలో జగిత్యాల జిల్లాలోని ప్రత్యేక పోలీసు బృందాలు,హెూంగార్డులు, ఎలాంటి అవాంఛనీయాలు చోటు చేసుకోకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.ప్రత్యేక బస్సుల ద్వారా భక్తులను గమ్యాలకు చేర్చారు.

**ఉగ్ర నారసింహునికి భక్తజన నీరాజనం**

ధర్మపురి క్షేత్రంలో సనాతన సంప్ర దాయరీతిలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్స వాలలో అంత ర్భాగంగా శనివారం జరిగిన శ్రీ ఉగ్రనార సింహుని తెప్పో త్సవ, డోలోత్సవ కార్యక్రమాలలో భాగస్వాము లయ్యేందుకు అశేష భక్త జనం క్షేత్రానికి తరలి వచ్చారు. ఉదయా తూర్వం దేవాలయాలను తెరవగా, సంప్రోక్షణం అనంతరం దేవస్థానం వంశపారంపర్య యాజ్ఞికులు కందాళై పురుషోత్తమాచార్య,వేద పండి తులు రమేశశర్మ మార్గ దర్శకత్వంలో అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, నేరేళ్ళ శ్రీనివాసాచార్య, హరినాథాచార్య, రమణాచార్య, మూర్తి, వంశీ కృష్ణ , కిరణ్, విజయ్, అరుణ్, అలంకృత లక్ష్మీ సమేత ఉగ్ర నారసింహుడు ఆలయాల లో, దేవస్థానం ఏసీ, ఈఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్య అర్చనలు, నిత్య కల్యాణంతో పాటు పురుషసూక్త, శ్రీసూక్త, భూసూక్త, నృసూక్త, లక్ష్మీసూక్త, విష్ణుసూక్త, మన్యుసూక్త, సుదర్శన, విశ్వక్సేన, తిరుకళ్యాణ మహెూత్సవ వ్యాహృ కర్మణి ఆవాహిత సర్వ దేవతాహ్వానం, గరుడ, ఆళ్వారుల హవనం, లోక కళ్యాణార్థం వ్యాహృతి హెూమాది ప్రత్యేక క్రతువులను నిర్వహించారు. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు, యాత్రికులు పరమ పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, సుప్రభాత దర్శనానికి వివిధ ఆలయాల ముందు బారులు తీరి నిలుచున్నారు. అత్యధిక సంఖ్యలో భక్తులు కోడెమొక్కులు, వల్లుబండ, గండాదీపాది మొక్కులు తీర్చుకున్నారు. సహస్ర స్వర్ణ కమలార్చ నలో పాల్గొన్నారు. సంతానార్థం హెూమగుండం వద్ద ప్రత్యేక పూజలు చేయించుకుని భగవదాశీస్సుల నొందారు. ప్రధానంగా ఉగ్ర నారసింహా లయంలో చాలామంది భక్తులకు పూనకం రావడం, తమ భవిష్య త్తును, మంచిచెడులను భక్తులు అడిగి తెలుసు కోవడం కనిపించింది. కాగా శ్రీయోగా నంద నారసింహుని తెప్పోత్సవ, డోలోత్సవాల సందర్భంగా ఆలయానికి గణనీయ ఆదాయం సమకూరింది. టికెట్ల ద్వారా, ప్రసాదాల విక్రయాల ద్వారా, అన్నదానం ద్వారా అదనపు ఆదాయం లభించినట్టు ఏసీ,ఈఓ శ్రీని వాస్ వివరించారు. ఉగ్ర నార సింహుని తెప్పోత్సవ, డోలోత్సవాల సందర్భంగా ఉదయా త్వూర్వం నుండి గోదావరిలో స్నానాలను సుదూర ప్రాంతాలకు చెందిన అశేష భక్తులు సంప్రదాయా చరణలో భాగంగా ఆచరించారు.

## జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన తుంగూరు విద్యార్థిని



**చురకలు విలేకరి, బీర్ పూర్ మర్చి 15 :** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామ జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న. పుడూరి ప్రణీత. పుడూరి భూపతి కూతురు జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్నట్టు పాఠశాల ప్రధానో పాధ్యాయులు భాస్కర్ రెడ్డి తెలిపారు. మెట్ పల్లి పట్టణంలో సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో లివింగ్ అండ్ ఫర్ గివింగ్ అనే అంశంపై జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలవడం చాలా ఆనందంగా ఉందని జిల్లాలో తుంగూరు పాఠశాల విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలవడం పాఠశాల కి గర్వకారారణంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రనిత ను పాఠశాల ప్రధానోపాధ్యా యులు తుంగూరు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు యువకులు అభినందించారు.

## పేరా పల్లిలో వైద్య విద్యార్థుల దత్తత కార్యక్రమం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 15 :** కమాన్ పూర్ మండలంలోని పేరా పల్లి గ్రామంలో రామగుండం సింగరేణి ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ వైద్య కళాశాల 2024 బ్యాచ్ వైద్య విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ ఆదేశానుసారం శనివారం గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. 150 మంది విద్యార్థులు కుటుంబ దత్తత కార్యక్రమం ఫ్యామిలీ ఎడాప్షన్ యందు చేపట్టడం జరిగింది. గతంలో తీసుకున్న కుటుంబాలతో పాటు మరికొన్ని కుటుంబాల యొక్క వివరాలు సేకరించారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశము సమాజంలో ఎన్ని రకాలైన కుటుంబాలు ఉన్నాయని వారి పిల్లల సంఖ్య వారి యొక్క వార్షిక ఆదాయము జీవనస్థితిగతులు ఆరోగ్యపు అలవాట్లు పరసరాల యొక్క పరిశు భ్రత గురించి వివరాలు సేకరించారు. అలాగే వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. వైద్య పరీక్షలు నిర్వహించి ఏమైనా అనారోగ్య సమస్యలు ఉన్నట్లయితే వైద్య నిపుణులు అయితే అందించగలమని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ ఇన్చార్జి హెచ్ ఓ డి డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అలాగే డాక్టర్ కావ్య రాసన్ సీనియర్ ప్రెసిడెంట్ ఆరోగ్య బోధకులు కే తిరుపతిరెడ్డి మరియు టి నాగరాజు ఉపజిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి సింగ్ తో పాటు డాక్టర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాలి



**మొదటి పేజీ తరువాయి...**సైన్స్ వంటి సబ్జెక్టులలో ఒక నెలరోజుల కోర్సు వల్ల విద్యార్థులకు బోధన పైన శ్రద్ధ పెరుగుతుందని వారి నైపుణ్యాలను పెంచుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డిఈఓ రాము, డిడబ్ల్యుఓ నరేష్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ సాంకేతికతతో వినియోగదారులకు సేవలు

**మొదటి పేజీ తరువాయి...**క్రమబద్ధంగా సిబ్బంది పరంగా విభజించి, దశల వారీగా నిర్వహణ చేపట్టి వివరాలు నమోదు ప్రక్రియ సులభతరంగా చేపట్టవచ్చున్నారు. విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గించడంలో యూనిక్ పోల్ నంబరింగ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.వినియోగదారులకు మరింత నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 93.6 శాతం విద్యార్థులు హాజరు

**-ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), మార్చి15 :** పెద్దపల్లి జిల్లాలో జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం సంవత్సరం పరీక్షకు 93.6 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సరం మ్యాథ్స్ 2బి/ జువాలజి/ హిస్టరీ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు (3895) మంది హాజరు కావాల్సి ఉండగా, (3647)మంది హాజరు కాగా,(248) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 93.6 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ బోధన అమలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లో ఎంపిక చేసిన ఎంపీపీస్ ఎర్దండి, తిమ్మాపూర్ పాఠశాలల్లో కృత్రిమ మేధ బోధనను 3,4,5 తరగతుల వారికి మండల విద్యాధికారి బండారి మధు కంప్యూటర్ విద్యా తరగతులను శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యాధికారి మధు మాట్లాడుతూ 2 పాఠశాలల్లో విద్యార్థులకు ఏఐ తరగతులను నిర్వహించడానికి ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు.ఒక్కో పాఠశాలలో స్థానిక ఉన్నత పాఠశాల లోని ఐదు కంప్యూటర్లను ఉపయోగిస్తూ ప్రాథమిక విద్యార్థుల అభ్యసన సామర్థ్యా లను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) బోధనకు నిర్ణయం తీసుకుంది అని తెలిపారు. 3,4,5 తరగతుల వారికి.ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాలను మదింపు చేయడంతో పాటు, వెనుకబడిన విద్యార్థులకు ధారాళంగా చదవడం మరియు గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయడం దీని ద్వారా సులభంగా నేర్పించడం జరుగుతుంది . మునుపటితో పోలిస్తే పురోగతి ఎలా ఉందో పరిశీలించి నివేదికను తయారు చేస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో సహకారసంఘం చైర్మన్ బస శ్రావణ్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, భూపతి, విజయలక్ష్మి, నికిత,మాజీఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్, మాజీ వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల అనువాద నీతి కథల పుస్తక ఆవిష్కరణ





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 15 :** జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన సంగనభట్ల చిన్న రామకృష్ణయ్య తెలుగులో రాసిన నీతి కథలను మండల కేంద్రం వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఆంగ్ల మాద్యమ స్కూల్ అసిస్టెంట్ కొత్తకొండ మనోజ్ కుమార్ ఆంగ్లంలోకి అను వదించిన"ది స్కార్పియన్స్ అవెకింగ్ అండ్ అదర్ స్టోరీస్" పుస్తకాన్ని హైదరాబాద్ రవీంద్ర భారతిలో సీనీ హీరో సుమన్, సంగీత దర్శకులు ఘంటాడి కృష్ణ, ప్లేబాక్ సింగర్ ప్రణయ్,తారా ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్, డైరెక్టర్ సుంకె రాణిష,మాజీ బీసీ కమి షన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన రావులచేతుల మీదుగా ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా తారా ఆర్ట్స్ అకాడ మీప్రతియేటా కవులకుఅందించే అవార్డు2025ను ఉపాధ్యాయు డు,యువ ఆంగ్ల రచయిత కొత్త కొండ మనోజ్ కుమార్కు అందజేసి సన్మా నించారు.ఈకార్యక్రమంలో తెలంగాణ సాహితి అకా డమి మొదటి చైర్మన్ నందిని సిద్దారెడ్డి, మాజీ డిజిపి డా,సి ఎన్ గోపీనాథ రెడ్డి, మల్కాజిగిరి ఆడషనల్ డిసిపి ఎన్ వెంకటర మణ, మధ్యప్రదేశ్ పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి ఐఎఎస్ ఇతర ప్రముఖ ప్రొఫెసర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచయిత కొత్తకొండ మనోజ్ కుమార్ మాట్లాతు తాను నిత్య విద్యార్థినని,తన విద్యార్థుల కు పాఠ్యపుస్తకంలోని విషయాలతో పాటు, విలువలు, వ్యక్తిత్వ వికా సాన్ని బోధిస్తానని, ప్రతిరోజూ రెండు నుండి మూడు గంటలు పుస్తక పఠనం చేస్తూ జ్ఞానసము పార్జన దిశగా ప్రయత్నిస్తానని తెలిపారు. హీరో సుమన్ మాట్లా డుతూ, విద్యార్థులను ఆదర్శ పౌరులు గా తీర్చిదిద్దేది గురువు లేనని మనోజ్ కుమార్ వృత్తి పరంగా రాణిస్తూ, రచయితగా,వ్యాసకర్తగా, అనువాద కుడిగా రాణించడం ప్రసంశనీయమన్నా రు.మంచి రచనలు చేస్తూమరింత ఎత్తుకు ఎదగాలని యువ రచయిత మనోజ్ కుమార్ను పలువురు అభినందించారు.

## ఎఫ్‌సీఏ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి మార్చ్ 15 :** ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. హోలీ పర్వదినం సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముఖులను కలుస్తూ హోలీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ హోలీ వేడుకల్లో హిందూ ముస్లింల మధ్య స్నేహభావాన్ని పెంచేందుకు. ముస్లిం సోదరులతో కలిసి హోలీ ఆడారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఆగ సురేష్, ప్రధాన కార్యదర్శి బూరం సంజీవ్, ఉపాధ్యక్షుడు మహ్మద్ అజీమ్, సంయుక్త కార్యదర్శి జంగం విజయ్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా, సాదుల్ల (గుల్లు), సినీ నటుడు గోదుర్ మురళీ, గోదుర్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడపెల్లి వెంకట స్వామి, ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిట్లుగు కార్తిక్, సభ్యులు కమటం భరత్, అల్లకట్టు సత్యనారయణ,చిట్యాల అరుణ్, కోట రాజేందర్, సోగాల అంజి,ఎనుగందుల ఉదయ్, లక్ష్మి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేములకుర్తిలో హోళీ సంబరాలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (15) :** ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ శనివారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళావేదిక,గ్రామంలో ని ప్రదాన విదులలో వద్ద గ్రామస్తులు పెద్దలు పిల్లలు ప్రతి ఒక్కరు రంగు రంగుల కలర్స్ తో హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఒకరినొకరు రంగులను చల్లుకుని ఆనందంలో మునిగితేలారు. ఆత్మీయ మిత్రులతో హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాలు సభ్యులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# వేంకటేశ్వర స్వామి రథోత్సవం

-రథబలి హరణం
,వేధమత్రోచరణ మధ్య రథయాత్ర
-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు జాతర
-పాల్గొన్న భక్తులు ,గ్రామస్తులు













**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో అతిపురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి మెదలు రాత్రి 12 గంటల వరకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది.యజ్ఞ అర్చకులు చక్రపాణి నర్సింహామూర్తి చార్యు లు స్వామివారి ములవిరార్ కు పంచామృత లతో అభిషేకం చేసీ ఉత్సవమూర్తులను ప్రత్యేక పుజలు నిర్వహించారు. రాత్రి రథయాత్ర కోసం బలిహరణం చేసి వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగమ్మ లను రథంలోకీ తిసుకోచ్చి రథబలి తదితర పుజలను వేధమత్రోచరణ మధ్య నిర్వహించారు. అనతరం గ్రామంలోని ప్రధాన విదు లలో స్వామి వారి రథయాత్ర జరిగింది. స్వామి వారు అలయం కు చెరిన తర్వాత అర్చకులు స్వామి వారి ఉత్సవ ముర్తులతో నృత్యం చేశారు.అనతరం పడిత సత్కరం జరిగింది, జాతర వేడుకలలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నరు. ఈకార్యక్రమంలో దేవలయకమిటీ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు ,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్&ఆర్ కాలనీలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి), మార్చి 15 :** సింగరేణికి సంబంధించి లద్నాపూర్ ఆర్ & ఆర్ కాలనీలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ మైనింగ్ 2, లద్నాపూర్, రాజాపూర్ గ్రామాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, లద్నాపూర్ గ్రామంలో ఉన్న ఇండ్ల క్రింద ఉన్న 88 ఎకరాల భూమిని సైతం తప్పనిసరిగా సింగరేణి కు అప్పగించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. లద్నాపూర్ గ్రామ ఆర్ & ఆర్ కాలనీ వద్ద అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు మళ్లింపు, నీటి పారుదల శాఖ కాల్వల మళ్ళింపు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. లద్నాపూర్ గ్రామంలోని శ్రీరాముని ఆలయంలో రాబోయే శ్రీరామనవమి వేడుకల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సమస్య లేకుండా సింగరేణి అధికారులు చూసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.డిసెంబర్ 4, 2024 నాడు వచ్చిన స్వల్ప భూకంపం వల్ల పెద్దపల్లి మంథని రోడ్డు, కాల్వలో చిన్న క్రాక్స్ ఏర్పడ్డాయని, వీటిని సరి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, సింగరేణి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఈఈ ఆర్ &బీ భావ్ సింగ్, రామగిరి తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 15 :** తెలంగాణ రాష్ట్రం లో ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం కు పెద్దపీఠ వేస్తుందని మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా ఇంచార్జి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సుగుణ అన్నారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో శనివారం మహిళా కాంగ్రెస్ జిల్లా బాధ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యత్వం సాగుతున్న తీరుని అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం తెలంగాణ మహిళా పక్షపాతి ప్రభుత్వంగా పేరు గడిస్తుందన్నారు. మహిళల కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టడం తో పాటు చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేల ప్రభుత్వం కృత నిచ్ఛయంతో పనిచేస్తుందన్నారు. గత సెప్టెంబర్ 15న మహిళా కాంగ్రెస్ సభ్యత్వం నమోదు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, నేటి వరకు ఈ సభ్యత్వం నమోదు కొనసాగుతుంద న్నారు. జిల్లాలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న మహిళా కాంగ్రెస్ బాధ్యులు విధిగా తమవంతు సభ్యత్వాలను చేపించాలని సూచించారు.ఇప్పటికే తెలంగాణ మహిళా కాంగ్రెస్ సభ్యత్వంలో దేశం లోనే అన్ని రాష్ట్రాలా కన్న ముందు వరుసలో ఉండడం హర్షనీయం అన్నారు.మరింత ఉత్సాహంతో సభ్యత్వం నమోదు వేగవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.అలాగే స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆసక్తి ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేసి, ప్రజల ఆశీర్వాదంతో గెలవాలని ఆకాంక్షించారు.అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సభ్యత్వం నమోదు కొనసాగుతుందని, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ స్ఫూర్తితో, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ప్రోత్సాహంతో, ఇంచార్జి సుగుణ సలహాలు సూచనల మేరకు రాష్ట్రంలోనే సభ్యత్వం నమోదులో జిల్లాను అగ్రగామిగా నిలపాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందమ్మా, రాష్ట్ర కార్యదర్శి సుమలత,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ వివిధ హోదాల బాధ్యులు అల్లాల సరిత , పిప్పరి అనిత , అనుమల్ల మంజుల, మచ్చ లావణ్య, మచ్చకవిత, కరుణశ్రీ , పద్మ, హరిత వివిధ హోదాలో ఉన్న మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ విద్య



**చురకలు విలేకరి,మెట్ పల్లి , మార్చి 15 :** మెట్ పల్లి మండలంలోని వెంపేట్ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతిమేధ బోధనా (ఏఐ)ను ప్రవేశపెట్టాగ శనివారం గ్రామ పాఠశాలలో డిజిటల్ విద్యను ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన విద్య వ్యవస్థను తయారు చేయడానికి నిరంతర కృషి చేస్తుందని అదేవిదంగా తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఈ ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నట్లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిఆర్పి లక్ష్మీ, ఏపిపిసి చైర్మెన్ ఎలాల రమ,పాఠశాల ప్రధనోపాధ్యాయులు నాగరాజకుమారి, నర్సయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గోరుమంతుల ప్రవీణ్, పల్లిశేఖర్ గౌడ్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి




**చురకలు విలేకరి, బుగ్గారం, మార్చి 15 :** నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని, ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి అన్నారు. శనివారం బుగ్గారం మండలం కేంద్రంలో నిర్మిస్తున్న మండల పరిషత్ ఆఫీసు, రెవెన్యూ ఆఫీస్ ల భవనం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని, అలాగే పనులు తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ఇంటి పన్నులు వంద శాతం వసులు కావాలని అధికారులను అదేశించారు. వేసవి కాలం దృష్ట్యా గ్రామంలో నీటి సమస్య రాకుండా చూడాలని అలాగే పారిశుధ్యం పనులు సక్రమంగా జరగాలని గౌతమ్ రెడ్డి అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ అఫ్జల్ మియా ,ఏఈఈ మహేందర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 15 :** అసెంబ్లీ నుంచి మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక గాంధీచౌక్ వద్ద నిరసన తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసే ప్రయత్నం చేయగా పోలీసులు దగ్ధం చేయకుండా వారించారు. ఈ సందర్భంగా మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా సమస్యలపై ప్రశ్నించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని, ప్రశ్నించే అవకాశం ప్రతిపక్షాలకు ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒడ్నాల మల్లేశం,ఇందారపు రామన్న, సంగి శేఖర్, స్తంభంకాడి మహేష్,జెట్టి రాజన్న,అయ్యోరు వేణు, అనంతుల లక్ష్మణ్,నక్క రాజేందర్, చీర్నేని నర్సయ్,బండారి రంజిత్ ,కాశెట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఏజిపి



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 15 :** జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ ను శనివారం ధర్మపురి కోర్టు ఏజిపి ఇమ్మడి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ నూతన ఏజిపిగా భాధ్యతలు స్వీకరించగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ ను కలిసి లక్ష్మీనరసింహ స్వామి వారి చిత్ర పటం, స్వామి వారి ప్రసాదం అందజేశారు.

# పరామర్శ




**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 15 :** గల్ఫ్ దేశాల్లో వలస కార్మికులకు అండగా ఉండి సేవలందించిన మాజీ ఇంటర్నేషనల్ అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు జైత నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా రాయికల్ మండలం మూట పెల్లి గ్రామంలో వారి కుటుంబాన్ని ఇంటర్నేషనల్అంబేద్కర్ సేవా సమితి తెలంగాణ ఇన్చార్జి భూంపల్లి భీంరావు శనివారం పరామర్శించారు. మృతుడు జైతా నారాయణ దుబాయ్ ఇంటర్నేషనల్ అంబేద్కర్ సేవాసమితి మాజీ అధ్యక్షుడిగా కొనసాగుతూ గల్ఫ్ దేశాలలో కోఆర్డినేటర్ గా పని చేస్తూ తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల నుంచి వలస వెళ్లిన,ఏజెంట్ చేత మోసపోయినటు వంటి తెలంగాణ బిడ్డలను ఎంతోమందిని ఆదరించి టికెట్ ఇప్పిచ్చి ఇండియాకి పంపించి ఆదుకున్నారని తెలిపారు.గల్ఫ్ దేశాలలో ప్రమాదవశాత్తు చనిపోతే వారి బాడీలను దగ్గరుండి ఇంటికి చేర్చే వాళ్ళని గుర్తు చేశారు. గల్ఫ్ కార్మికులకు అండగా ఉండే జైతా నారాయణ అనారోగ్యంతో మృతి చెందడం అంబేద్కర్ సేవాసమితికి తీరంలోటుగా భావిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి పగడా సంతాపాన్ని వ్యక్తం చేస్తూ అతి త్వరలోనే ఇంటర్నేషనల్ అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ సేవా సమితి బృందం వస్తారని కుటుంబాన్ని ఆదుకొని ఆదరిస్తారని తెలిపారు.

# అన్నదాతల సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయం

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 15 :** ఎల్ఎం 4, ఎల్ఎం 5 కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించి శాశ్వత పరిష్కారం చూపిన కేకే మహేందర్ రెడ్డికి ధన్యవాదాలు జిల్లెళ్ళ గ్రామ చెరువులోకి వచ్చే సాగునీటి కాలువను మరియు దాచరం మీదుగా చినలింగాపూర్ పరిసర గ్రామాలకు వచ్చే కాలువలను రైతులతో కలిసి సందర్శించిన కాంగ్రెస్ నాయకులు ఎల్ఎం 4, ఎల్ 5 కాలువల ద్వారా పలు గ్రామాలకు సాగు అందివ్వడానికి కృషి చేసిన కేకే ,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కవ్వంపల్లి సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు,నాయకులు 11/6 ఎల్ఎం కాలువ శాశ్వత పరిష్కారం ద్వారా లక్ష్మీపురం గ్రామం వరకు నిర్మాణం పూర్తిచేసి అన్నదాతలకు అండగా ఉండేందుకు ప్రభుత్వ పెద్దలు కృషి చేస్తున్నారు..కాలువ నిర్మాణం కోసం ల్యాండ్ అక్వజేషన్ లో భూమి కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించే దిశగా కేకే మహేందర్ రెడ్డి కృషి చేస్తున్నారు.తమ గ్రామాలకు సాగు నీరు రావాలని రాత్రింబవళ్ళు కష్టపడి కేసుల పాలైన వివిధ గ్రామాల రైతులకు అండగా ఉంటాం.ప్రజా పాలనలో అన్న దాతలు బాధపడితే చూస్తూ ఊరుకోం... వారికి అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటాం.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల వ్యవసాయ కమిటీ అధ్యక్షులు, డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ నాయకులతో పాటు జిల్లెల్ల,చినలింగా పూర్,రామచంద్రపురం రైతులు పాల్గొన్నారు.

# హెూలీ పండుగ రోజున బిఆర్ఎస్ నాయకుల ఆందోళన

**-జిల్లా ప్రజలు బిఆర్ ఎస్ పార్టీ నాయకులను చూసి తూ,,, తూ,,, అంటున్నారు**

**-ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**

**-ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 15 :** హెూలీ పండుగ రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంగులు చల్లుకొని సిగ్గు లేకుండా ఆందోళన చేశారని జిల్లా ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులను చూసి తూ,,, తూ,,, అంటున్నారని ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య లు మండిపడ్డారు.ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్పార్టీఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లో శనివారం తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ప్రజా పాలన అందిస్తూ సంక్షేమం ఒకవైపు అభివృద్ధి మరోవైపు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీ వాళ్లకు లేదని ఆమె అన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడిన మాటలను ఆయన తీవ్రంగా ఖండించారు.బి ఆర్ ఎస్ కేసీఆర్ ప్రభుత్వము 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో అకారణంగా ఎంతోమంది ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసిందని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ధర్నా చౌక్ ను ఎత్తివేసిన ఘనత కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని ఆయన అన్నారు. మోరుదోపు పనులు చేసింది బిఆర్ఎస్ పార్టీ అయితే ప్రజా పరిపాలన ద్వారా మంచి పనులు చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఓర్వలేక కాంగ్రెస్ పార్టీపై నిందలు మోపుతున్నరని ప్రజలందరూ చూసి నవ్వుకుంటున్నారన్నారు.అసెంబ్లీ సెషన్ లో తప్పు చేస్తే ఎవరైనా సరే సస్పెండ్ చేస్తారని స్పీకర్ పట్ల బయట కూడా మర్యాదగా మాట్లాడుడూ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు నేర్చుకోవాలని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సస్పెండ్ చేసూడేనన్నారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు దోమ్మాటి నరసయ్య మాట్లాడుతూ హెూలీ పండుగ రోజున ప్రజలందరూ హెూలీ పండుగ సంబరాలు చేసుకుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగమేఘాల మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం సోచనీయమన్నారు. పండుగ రోజున మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు ఆందోళనలు చేయుమని పార్టీ శ్రేణులకు పిలుపు నివ్వడం వాళ్లకు బుద్ధి సిగ్గు లేకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య పండుగ రోజున ఆందోళన చేయించడం బుద్ధి సిగ్గు ఉండాలే అని ఆయన అన్నారు.పండుగ రోజున సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులందరిపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ , ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి డైరెక్టర్లు గంట చిన్న లక్ష్మి, శెట్టిపల్లి బాలయ్య, మెండే శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతూరి భూపాల్ రెడ్డి, గుర్రం రాములు,బండారి బాల్రెడ్డి, అన్నవేని రవి యాదవ్, ఎడ్ల రాజ్ కుమార్ దేవేందర్ ముదిరాజ్,దండు శ్రీనివాస్ , గంట కార్తీక్ గౌడ్ , మామిళ్ళ కిషన్, గోగూరి శ్రీనివాస్ రెడ్డి , నంది కిషన్ , పొన్నాల మల్లారెడ్డి కంచర్ల దేవయ్య , పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్ పుల్లయ్య గారి తిరుపతి గౌడు నెమలికొండ సత్తయ్య, సత్యనారాయణ, బాల్రాజ్ రమేష్ గౌడ్, ఎల్లా గౌడ్ ఇమామ్ బాయ్ కొత్తపల్లి దేవయ్య, జంగా బుచ్చిరెడ్డి, గంట బుచ్చా గౌడు, గుడ్ల శ్రీనివాస్, ధర్మేందర్, ఇలియాస్ సోషల్ మీడియా ప్రతినిధి బిపేట రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 15 :** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా సాధికారిక మహిళా కోఆర్డినేటర్ దయ అరుణ అన్నారు. శనివారం ధర్మారం మండలం లోని ప్రకాష్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పినటువంటి పథకాలపై జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ ఉద్దేశించి మాట్లాడారు. లేబర్ కార్డు, సుకన్య సమృద్ధి యోజన, సురక్ష భీమా యోజన, ఆటల్ పెన్షన్ యోజన, జీవన జ్యోతి యోజన, మహిళ చట్టాలపై మరియు హక్కుల గురుంచి వివరిస్తూ, మహిళ సాధికారత దిశగా ప్రతి ఒక్కరూ పయనించాలని సూచించారు. అత్యవసర సమయంలో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్ల గురుంచి తెలియజేశారు. ఋతు క్రమం మరియు పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ విజయ నిర్మల, మహిళలు పాల్గొన్నారు.

## బడుగులకు రాజ్యాధికారంతో కాన్షీరాంకు నివాళి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 15 :** బడుగులకు రాజ్యాధికారం సాధించడంతోనే కాన్షీరాంకు అసలైన నివాళి అని మాదిగ శక్తి వ్యవస్థాపకుడు బొంకూరి సురేందర్ సన్నీ అన్నారు.మాదిగ శక్తి అద్వర్యంలో శనివారం పెద్దపల్లిలో ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు నిర్వహించారు. జెండా వద్ద కాన్షీరాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సన్నీ మాట్లాడుతూ కాన్షీరాం ఆశయాలకు అనుగుణంగా రానున్న రోజుల్లో బిసి అభ్యర్తులను ఎమ్మెల్యేలుగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. మాదిగ శక్తి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి అధ్వర్యంలో కాన్షీరాం 91వ జయంతోత్సవాన్ని నిర్వహించగా తాడూరి శ్రీమాన్, మంద భాస్కర్ యాదవ్, రామగిరి చంద్రమౌళి, గద్దల వినయ్ కుమార్, తూముల శ్రీనివాస్, బొద్దుపల్లి రామ్మూర్తి, బొంకూరి నరేందర్, కుక్క అశోక్, కల్లెపల్లి సతీష్, తాళ్లపల్లి అంజయ్య, బొరగల్ల రాంబాబు, ఆర్నకొండ ఈశ్వర్, పులిపాక రాజు, కుక్క శ్రవణ్, బొంకూరి నవీన్, పల్లె రాజేందర్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాలల పలుకుబడికి తలొగ్గి మాదిగ నిరుద్యోగులకు ద్రోహం చేస్తున్న ప్రభుత్వం

**-ఎంఆర్పిఎస్ అధ్యక్షులు సోమారపు శరవింద్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 15 :** ఎస్సి వర్గీకరణ జరగకుండానే ఉద్యోగ పరీక్షల ఫలితాలు నియామకాలా? ఇదెక్కడి న్యాయం?ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట ఎంఆర్ పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నిరసన దీక్షలు చేపట్టడం జరిగింది.ఎస్ సి వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపడుతామని శాసనసభ సాక్షిగా ముఖ్యమంత్రి మాట్లాడినారని అన్నారు.మాటలతో మభ్యపెట్టి ఉన్న ఉద్యోగాలు మాలలకు దోచిపెట్టి నమ్మిన జాతికి రేవంత్ రెడ్డి నమ్మకద్రోహం తలపెట్టిండు.ఇప్పటికే నష్టపోయాం మళ్లీ ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేస్తూ రేవంత్ సర్కార్ మరింత నష్టానికి గురిచేసింది మాదిగలే కాకుండా మెజార్టీ ఎస్సీ కులాలకు ఉద్యోగాలు దక్కనీయకుండా ద్రోహం చేసింది.ఇచ్చిన మాటకు కట్టుబడి విడుదల చేస్తున్న వివిధ ఉద్యోగ పరీక్ష ఫలితాలకు కూడా వర్గీకరణ వర్తించేలా ఆర్డినెన్స్ తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాన్నియమాకాలు చేపట్టాలి.ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీలో సంపూర్ణమైన వర్గీకరణ చట్టాన్ని తక్షణమే తీసుకురావాలి అని డిమాండ్ చేస్తూ చేయడం జరిగింది నిరసన దీక్ష చేయడం జరిగింది.నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ పాల్గొనడం జరిగింది అలాగే ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ముక్క దేవయ్య రాజేష్ ప్రధాన కార్యదర్శి బక్కి నరసయ్య ప్రచార కార్యదర్శి టీ నర్సయ్య కార్యదర్శి సిరిసిల్ల రాజయ్య పట్టణ అధ్యక్షులు కనకరాజు గ్రామ శాఖ అధ్యక్షులు సోమారపు బాలరాజు సీనియర్ నాయకులు కుల పెద్దమనుషులు ప్రహ్లాద్ సోమారపు లక్ష్మణ్ సుధాకర్ జే దేవయ్య కానాపురం అంజయ్య తిరుపతిమల్లేష్ కొడముంజ దేవరాజ్ నరసయ్య దేవరాజు దళిత నాయకులు అందే సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణ జిల్లాలో పూలే అంబేద్కర్ జ్ఞానమాల

**-అంబేద్కర్ జన్మస్థలం మౌ పట్టణంలోని అంబేద్కర్ ఇంటిలో అస్థికల వద్ద,కంకణ దీక్ష ,**

**-మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి కి ఆహ్వానం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 15 :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్చి చివరివారంలో, ఉత్తర తెలంగాణ లోని అన్ని జిల్లాలలో మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు, అంబేద్కర్ జన్మస్థలమైన ఇండోర్ జిల్లా మౌ పట్టణం లోని అంబేద్కర్ ఇంటిలో అంబేద్కర్ అస్థికల వద్ద, కంకణ దీక్ష చేపట్టడం జరిగిందన్నారు అదేవిధంగా రైసన్ జిల్లాలో సామ్రాట్ అశోక చక్రవర్తి గౌతమ బుద్ధుని, అస్థికల వద్ద నిర్మించిన సాంచి స్తూపం వద్ద దీక్ష చేయడం జరిగింది పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమానికి,మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి నీ శనివారం కలిసి ఆహ్వానించినట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు,మైస రాజేష్, ఆలయ ఫౌండేషన్, సీఈవో,తీట్ల రమేష్ బాబు, డిప్యూటీ సీఈవో,మిట్టపల్లి రాజేంద్ర కుమార్ లు తెలిపారు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలై 2024 నవంబర్ 26 కు, 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో నవంబర్ 26 2024న ప్రారంభమైన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని చేపట్టేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి దళిత బహుజన సంఘాలు ఆసక్తి చూపుతున్నాయన్నారు, కలిసి వచ్చే దళిత బహుజన అనగారిన వర్గాల వర్గాలతో పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు అన్ని వర్గాల వారు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 15 :** సింగరేణి యువ బలగం సభ్యులు స్పందిస్తున్న తీరు హర్షనియం అని మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి అన్నారు.శనివారం ఆర్జీ త్రి ఏరియాలోని ఓసిపి టు లో ఈ పి ఆపరేటర్ పాల కృష్ణ మూర్తి వారి కూతురు కోమలి మరియు హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న దేగ నరేష్ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు మరియు కూరగాయలు అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయం, మా మిత్రుడు మేకల మారుతి యాదవ్ ద్వారా సింగరేణి యువ బలగం టీంకి కుటుంబ పరిస్థితి చెప్పగానే స్పందించి సహాయం చేసిన పాల కృష్ణమూర్తి ,దేగ నరేష్ కు కృతజ్ఞతలు. మంచి ఆలోచనతో ప్రారంభించిన యువ బలగం టీంకు వస్తున్న స్పందన చూస్తుంటే సమాజంలో సేవ చేసేవారికి ఒక వేదికగా అనతి కాలంలోనే నిలవడం వీరి యొక్క నిజాయితీ, నిబద్ధతకు నిదర్శనం. ఇలాంటి పేదవారి కోసం కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు మేకల మారుతి యాదవ్,మంద్రి ఓదెలు కొట్టే స్వామి నీర్ల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి మండలంలో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**- బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 15 :**

రామగిరి మండలం లో ఆధార్ కేంద్రాలు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ అన్నారు. త్వరగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని రామగిరి మండల తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దృష్ట్యా సుమారు 40,000 మంది జనాభా కలిగిన అతి పెద్ద మండలం. జనాభా ప్రతిపాదికన రామగిరి మండలంలో మూడు లేదా నాలుగు ఆధార్ కేంద్రాలు అందుబాటులో ఉండాలి కానీ ఇక్కడ ఒక్క ఆధార్ కేంద్రం కూడా అందుబాటులో లేక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, ఆధార్ కార్డు సవరణల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.చిన్నపిల్లల మరియు ఆడపిల్లల ఆధార్ అప్డేట్ లేకపోవడంతో ఆర్టీసీ బస్సులలో వారి యొక్క ఆధార్ కార్డు అంగీకరించడం లేదు దీంతో ప్రజలు ఉచిత బస్సు సౌకర్యం పొందలేక పోతున్నారు. కావున ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను గ్రహించి మండలంలో జనాభాకు సరిపడు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారుల ను కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తోట్ల రాజు మరియు బిజెపి నాయకులు నాంసాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేలిముద్రలు పడక ఇబ్బంది పడుతున్న తాపీ మేస్త్రీలు

**-లేబర్ కార్యాలయాల్లో ఐరీస్ మిషన్లు ఏర్పాటు చేయాలి**

**-కార్మికులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి**

**-భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం అధ్యక్షులు చిలువేరు స్వామి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 15 :** తాపీ పని చేస్తున్న మేస్త్రీలకు క్లెయిమ్స్ రెన్యువల్ చేసే సమయంలో వేలిముద్రలు పడక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లేబర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయడంతో సిమెంటు పని చేస్తున్న తాపీ మేస్త్రీలకు వేలిముద్రలు పడక సంక్షేమ పథకాల వల్ల వచ్చే డబ్బులు కోల్పోవాల్సి వస్తుందన్నారు. క్లెయిమ్స్ మరియు కార్డు రెన్యువల్ చేసే సమయంలో సమస్యలు తలెత్తుతున్నాయి అన్నారు. వెంటనే ఆన్లైన్ సమస్యలను మెరుగుపరిచి కార్మిక శాఖ కార్యాలయాల్లో, మీసేవ కేంద్రాలలో "ఐరిష్" మిషన్ ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్ క్లెయిమ్స్ లను త్వరగా పరిష్కరించాలన్నారు.55 సంవత్సరములు నిండిన కార్మికులకు 5 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,ప్రమాద బీమా 10.లక్షల రూపాయలు, సాధారణ మరణం 5.లక్షలు, మ్యారేజ్ గిఫ్ట్, మరియు మెటర్నటీ 1.లక్ష ఇవ్వాలని, నిర్మాణ కార్మికులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, అడ్డాల వద్ద రెస్ట్ షెడ్, టాయిలెట్, కనీస సదుపాయాలు కల్పించాలని, వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే షరీఫ్, కొయ్యడ సంపత్,కుసుమ సురేష్, బండి తిరుపతి,రాములు, రాజమల్లు, రమేష్, అంజయ్య, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ముదిరాజ్ కమిటీ ఎన్నిక



**చురకలు ప్రతినిధి కమాన్పూర్, మార్చి 15 :** కమాన్ పూర్ మండలం లోని జూలపల్లి గ్రామంలోని తూర్పు వాడ పెద్దమ్మ ఆలయంలో శనివారం ముదిరాజ్ కుల పెద్దమనిషి, పెద్దమ్మ ఆలయ చైర్మన్ ఎన్నిక కుల బాంధవుల సమక్షంలో నిర్వహించారు. కుల పెద్ద మనిషిగా సోప్పరి సంతోష్ కుమార్, పెద్దమ్మ తల్లి ఆలయ చైర్మన్గా అనవేన సదయ్యలు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కుల పెద్దలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంతోష్, సదయ్య మాట్లాడుతూ..తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని, ముదిరాజ్ కుల బాంధవుల్లో ఓ ఒక్కరికి సమస్య వచ్చిన వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు.తమ పై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముదిరాజ్ కులాబాంధవులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చొప్పరి తిరుపతి,వైస్ ప్రెసిడెంట్ పోలుదాసరి కొమురయ్య, కార్యదర్శి చొప్పరి శంకర్, మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, మాజీ ఆలయ చైర్మన్ చొప్పరి లింగయ్య, అనవేన భూమయ్య, దండేపెల్లి రాజయ్య,చొప్పరి భీంరాజ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఒగ్గు కథ కళాకారుడు

# "సింగరవేణి"కి ఉగాది పురస్కారం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి) మార్చి 15 :**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నవాబ్ పేట గ్రామానికి చెందిన ప్రముఖ ఒగ్గు కథ కళాకారుడు సింగర వేణి మల్లేష్ యాదవ్ కు ఉగాది పురస్కారం దక్కింది. తార ఆర్ట్స్ అకాడమీ వారు శుక్రవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో విశ్వ వాసు నామ ఉగాది కళొత్సవం - 2025 ఉగాది పురస్కారాలను అందజేశారు. జానపద కేటగిరీలో జానపద ఒగ్గు కథ కళాకారుడు మల్లేష్ యాదవ్ ఉగాది పురస్కారానికి ఎంపిక కాగా సినీ ఆర్టిస్ట్ సుమన్, ఐఏఎస్ పరికిపండ్ల నరహరి చేతుల మీదుగా అందుకున్నారు. తన కళను గుర్తించి ఉగాది పురస్కారానికి ఎంపిక చేయడంతో పాటు, ప్రాచీన కళలను ప్రోత్సహిస్తున్న తార ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ అధ్యక్షులు సంకె రాజేష్ తో పాటు, అకాడమీ సభ్యులకు మల్లేష్ యాదవ్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# దళిత వ్యతిరేక ప్రభుత్వం అంటేనే బీఆర్ఎస్

## 1రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి పాలాభిషేకం : మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 15 :** దళిత వ్యతిరేక ప్రభుత్వం అంటేనే బీఆర్ఎస్ ప్రభుత్వం అని గతంలో దళితుల పట్ల ఎంత వివక్ష చూపించారో అందరికీ తెలుసునని తంగళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్‌టోని అన్నారు. తంగళపల్లి మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బిడ్డ,అసెంబ్లీ స్పీకర్‌ను అవమానించే పద్ధతిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడిన తీరు సహించరాని దన్నారు.అసెంబ్లిని అవమానించే పద్ధతిలో మాట్లాడిన మీ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకుంటే మీకు తప్పుగా అనిపిస్తుందా పని ఆయన ప్రశ్నించారు,బీఆర్ఎస్ పార్టీ లీడర్లు సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటాన్ని దహనం చేయడం పట్ల తీవ్రంగాఆయన మండిపడ్డారు మీ ప్రభుత్వ హయమలో దళితులకు ఎన్ని వాగ్దానాలు చేసి ఎలా ముంచారో అందరికీ తెలుసునన్నారు,మీ ప్రభుత్వ హయంలో దళితులను , బీసీలను అవమానించినప్పుడు మీ నాయకులు యెటు పోయారో చెప్పాలి. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలకు అన్యాయం జరిగితే దిష్టి బొమ్మలు దహనం చేసినంమీలాగా మీ నాయకుడి మెప్పు కోసం ధర్నాలు, దిష్టిబొమ్మ దహనాలు చేయలేదన్నారు. మీరు నిరంకుశ పాలన గురించి అందరికీ తెలుసు...గతం మరచి మాట్లాడితే ప్రజలు సహించరు.ప్రజా పాలనకు అండగా ఉండండి..లేనిపోని కట్టు కథలు అల్లుతూ అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మునిగల రాజు, మండల వైస్ ప్రెసిడెంట్ గుగ్గిల శ్రీకాంత్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆరేపల్లి బాలు పొన్నాల పరుశురాముడు, ఎటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చుక్క శేఖర్,ఎగుర్ల ప్రశాంత్,నాయకులు మోర లక్ష్మి రాజం,ఎండి ఇక్బాల్,పెద్దురి తిరుపతి, పొన్నం లక్ష్మణ్,బాలసాని శ్రీనివాస్, లింగారెడ్డి భరత్,కిషన్,కరుణాకర్ గౌడ్,పరుశురాం ,అనీఫ్ తదితరులు ఉన్నారు.

### నర్సరీ ఓపెన్ చేస్తున్న కార్మికులకు

# జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 15 :** సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన నర్సరీలో పనిచేస్తున్న మహిళ కాంట్రాక్టు కార్మికులకు జీవో ప్రకారం వేతనాలను ఇవ్వాలని సర్కిల్ విడుదల అయిన అమలకు నోచుకోవడం లేదని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.సింగరేణి కాల్ బెల్ట్ ఏరియా వ్యాప్తంగా నర్సరీలలో పని చేస్తున్న మహిళా కాంట్రాక్టు కార్మికులు సరైన వేతనాలు లేక చాలీచాలని జీతాలతో శ్రమ దోపిడీకి గురవుతూ కాలం వెల్లదీస్తున్న పచ్చదనం పరిశు భ్రతగా కాలుష్యం నిరించేదుకు పచ్చని పూలు మొక్కలు చెట్లు మొక్కలను సాగు చేస్తూ పర్యావరణానికి యుగాంతం కలగకుండా నిత్యం రోజువారీగా మొక్కలను పరిరక్షిస్తూ పాటుపడుతున్న ఈ మహిళా కాంట్రాక్టు కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం జీం ప్రకారం వేతనాలు ఇవ్వకుండా చిన్న చూస్తున్నది నిత్య అవసరాలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఈ చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ మరియు పిల్లల చదువుల ఫీజులు కట్టలేక... ఇబ్బందులు. పడుతున్నారని మద్దెల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమ దోపిడీకి గురవుతున్న మహిళా కార్మికుల పట్ల తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘంపక్షాన సింగరేణి యాజమాన్యం మరియు. కాంగ్రెస్ పార్టీ పెద్దల తీసుకువెళ్లగా తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ దృష్టికి పరమరలు సమస్యలను తీసుకువెళ్లడం జరిగింది దీనితో సింగరేణి సంస్థ సీ అండ్. ఎండి. బలరాం నాయక్ అధికారులతో చర్చించి జీవో ప్రకారం వేతనాలు అందించనున్నామని జీవో విడుదల చేసినప్పటికీ ఆ యొక్క జీవో సర్కులర్ ఇంతవరకు అమలుకు నోచుకోవడం లేదు కావున ఇప్పటికైనా విడుదల చేసిన జీవో సర్కులర్ ను సింగరేణి వ్యాప్తంగా అమలు చేయాలని తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నాము.

## జగదీశ్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 15 :** మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డిని వెంటనే బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి అందే మారుతి అన్నారు. శనివారం మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక దళితుడైన అసెంబ్లీ స్పీకర్ ని అవమానించే విధంగా మాట్లాడటం జగదీష్ రెడ్డి కి సిగ్గుచేటని, ఆయన చేసిన వాక్యాలు వెంటనే వెనక్కి తీసుకొని స్పీకరుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగదీశ్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో మంత్రిగా కొనసాగిన జగదీశ్ రెడ్డి దళితుల సంక్షేమం కోసం ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే స్పీకర్ కు క్షమాపణ చెప్పకపోతే జగదీశ్ రెడ్డి ఇంటిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని అందే మారుతి హెచ్చరించారు.

## పాఠశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థుల సహకారం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మార్చి 15 :**

కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు దాతలుగా చేరి పాఠశాల అభివృద్ధికి సహకారం అందించారు. రూ. 1 లక్ష 90 వేలతో కమర్షియల్ వాటర్ ప్లాంట్, కూల్ ఫ్రిడ్జ్, సీసీ కెమెరాలు, ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. అస్తవ్యస్తంగా ఉన్న పాఠశాల క్రీడామైదానం ను బాగు చేయించారు. శనివారం ఫ్రీడ్జ్, ఫ్యాన్స్, సిసి కెమెరాలు ప్రారంభించి పాఠశాల యాజమాన్యం, విద్యార్థులకు అందించారు. అనంతరం 10 వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, జామెట్రీ బాక్స్, పెన్నులు అందించారు. ఈ కార్యక్రమంలో దాతలు అలీం, గణేష్, లక్ష్మణ్, రవీందర్ రెడ్డి, లింగారెడ్డి,ఐలయ్య, అజయ్ రెడ్డి, అనిల్ గౌడ్,సతీష్ రావు,బుష్రెడ్డి, స్నేహస్ఫూర్తి ట్రస్ట్, మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డికి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 15 :** రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘానికి అధ్యక్షులుగా నియమితులైన సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు గుల్లపల్లి నరసింహారెడ్డి లను శనివారం నారాయణపురం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఆటో డ్రైవర్ల అధ్యక్షునిగా బొమ్మనవేణి రవి ఏకగ్రీవం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 15 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని 200, పైచిలుకు ఆటో యజమానులు మరియు డ్రైవర్లు కలిసి ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులుగా బొమ్మన వేణి రవి,నీ ఉపాధ్యక్షులుగా అల్లే రాజు, క్యాషియర్ గా మీరేటి శ్రీను, ప్రధాన కార్యదర్శిగా చింతల దిలీప్, సభ్యులుగా కొండ పరశురాములు గౌడ్, చాంద్ పాషా, తీగల దశరథ్, నమిలికొండ నరేష్, నిమ్మల ప్రవీణ్, ఇట్టి కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్‌మరియుఓనర్స్ ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు మరియు వీరితోపాటు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు లోకల్ యూనియన్ ప్రెసిడెంట్లు చింతల దిలీప్, వైస్ ప్రెసిడెంట్ తీగల దశరథ్, మరియు తిమ్మాపూర్ ప్రెసిడెంట్ అల్ల రాజు, వైస్ ప్రెసిడెంట్ గూడెం కిషన్, మరియు రాజన్నపేట్ ప్రెసిడెంట్ నీరేటి శ్రీను, వైస్ ప్రెసిడెంట్ పెద్దూరి శ్రీను, మరియు గంభీరావుపేట్ ప్రెసిడెంట్ తుమ్మల ధర్మపురి, వైస్ ప్రెసిడెంట్ సత్యం, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఎన్నుకున్న ప్రతి డ్రైవర్ కు ఓనర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆర్థిక సహాయం అందజేత



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మార్చి 15 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపురం గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికురాలిగా పనిచేస్తున్న న్యాతరి మల్లమ్మ ఈనెల 13న జగిత్యాల పట్టణంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయాల పాలైంది. శనివారం గ్రామపంచాయతీ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 2వేల ఆర్థిక సహాయం అందించి త్వరగా కోలుకొని విధుల్లోకి రావాలని కోరారు. మల్లమ్మ వైద్య ఖర్చులు పూర్తిగా గ్రామపంచాయతీ అధికారులు చెల్లించాలని ఆమె వీధుల్లోకి వచ్చేంతవరకు ఆమెకు వేతనం చెల్లించాలని ఈ సందర్భంగా కోమటి చంద్రశేఖర్ అధికారులను కోరారు.

# పరమ పుణ్యప్రదం ...అన్నదాన మహా దానం





## -బ్రహ్మోత్సవాలలో వేలాది మందికి ఉచిత భోజనం

**రామ కిష్టయ్య సంగన భట్ల**

"గజ తురగ సహస్రం, గోకులం కోటి దానం, కనక రజత పత్రం, మేతిని సాగరంతం, ఉపాయ కుల విషుత్తం కోటి కన్యా ప్రదానం, నహీ నహీ బహు దానం అన్నదానం సమానం"... ఒక వ్యక్తి వెయ్యి ఏనుగులను, గుర్రాలను కానుకగా ఇచ్చినా లేదా కోటి ఆవులను, ఎన్ని వెండి మరియు బంగారాన్ని కానుకగా ఇచ్చినా, సముద్రం వరకు మొత్తం భూమిని కానుకగా ఇచ్చినా, వంశం యొక్క మొత్తం సేవలను అందించి, కోటి స్త్రీల వివాహానికి సహాయం చేసినా, అన్నదానంతో సమానం కావు.హిందూ ధర్మంలో ఆకలితో ఉన్న జీవికి ఆహారం ఇవ్వడం కంటే మంచి పూజ గానీ మరొక ఆచారం లేదని భావన. అన్నదానం అనేది మహాదానం., అన్నం అంటే ఆహారం, 'దానం' అంటే ఇవ్వడం లేదా దానం చేయడం. అన్న దానాన్ని వివిధ రకాల దానంలో 'మహాదానం' అంటారు. ఇది సనాతన ధర్మ సంప్రదాయంలో ముఖ్యమైన భాగం. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పినట్లు "అన్నాద్ భవన్తి భూతాని". ఆహారం సమస్త సృష్టిని పోషిస్తుందని అర్థం. ఒక వ్యక్తి ఆకలిని తీర్చడం కోటి గోవుల దాన ఫలితంతో సమానమైనది. దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న" అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని పెద్దలు చెప్తారు. ఏది దానంగా ఇచ్చినా... ఎంత ఇచ్చినా ఇంకా ఇంకా కావాలనిపిస్తుంది. కానీ అన్నదానంలో మాత్రం దానం తీసుకున్న వారు ఇంక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారు. ఏ దానం ఇచ్చినా దానం తీసుకున్నవారిని మనం సంతృప్తి పరచ లేక పోవచ్చు కాని అన్నదానం చేస్తే మాత్రం దానం తీసుకున్న వారిని పూర్తిగా సంతృప్తి పరచ వచ్చును. ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఇతరుల కడుపు వెంటనే నింపొచ్చు. ఈ భావనతోనే ధర్మపురి క్షేత్రంలో ఏటా సాంప్రదాయ రీతిలో 13రోజులపాటు నిర్వహించే శ్రీ లక్ష్మీ నరసింహ, శ్రీ వేంకటేశ్వర స్వాముల వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్తానం పక్షాన దాతల సహకారంతో నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది.ఈ ఏడు దేవస్తానం ఈఓ శ్రీనివాస్ దర్శకత్వంలో, జక్కు రవీందర్ నేతృత్వంలోని ధర్మ కర్తల మండలి ఆధ్వర్యంలో , ఉద్యోగుల, స్థానిక రైస్ మిల్లర్ల, వర్తక వాణిజ్య వ్యాపార వేత్తలు, భక్తుల సహకారంతో, నిత్యం వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగు తున్నది.

**స్వచ్ఛంద సంస్థల సేవలు**

అలాగే అన్నపూర్ణ సేవా సమితి కన్వీనర్ పెద్దంభట్ల పెద్ద నరేందర్ మార్గదర్శకత్వంలో భక్తులకు చల్లని త్రాగునీరు, లస్సీ అందిస్తున్నారు. నిత్యాన్న దాన సత్రం అధ్యక్షులు కొరిడే దత్తాత్రి, కార్యదర్శి అంబరీష చారి, సభ్యుల నిర్వహణలో పులిహోర పంచి పడుతున్నారు.గోదావరి నది స్నానాలు దైవ దర్శనానికి వచ్చే భక్తులు, డెప్యూటెషన్ లపై విధులు నిర్వర్తించే అధికారులు, ఉద్యోగులు, భారీ బందోబస్తు ఏర్పాటు కోసం నియమితులయ్యే పోలీసులు రుచికరమైన అన్నం, సాంబారు, కూరలు, పచ్చడి, మజ్జిగ తో కమ్మని భోజనం చేసి ఆకలి తీర్చుకుని ఆనందంగా నిర్వాహకులను అభినందిస్తూ తిరిగి వెళుతున్నారు.



# ఖాళీ స్థల యజమానులు రాయితీని సద్వినియోగం చేసుకోవాలి



## -జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత

**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 15 :** ఆస్తుల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అమలు చేస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అన్నారు. శనివారం రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో ఎల్ ఆర్ ఎస్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సేవ కేంద్రాన్ని సందర్శించారు. ఆస్తుల క్రమబద్ధీకరణకు 2020 ఆగస్టులో వెయ్యి రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకున్న ఇంటి యజమానులకు చరవాణి ద్వారా 25 శాతం రాయితీ సమాచారాన్ని అందించారు. మార్చి 31వ తేదీ వరకు 25 శాతం రాయితీ వర్తిస్తుందని తల యాజమానులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆస్తుల క్రమబద్ధీకరణను మున్సిపల్ సిబ్బంది స్థల యజమానులకు అవగాహన కల్పించి ఎల్ఆర్ఎస్ చేపట్టేలా ప్రోత్సహించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్ను బకాయిలను వసూల్ చేయాలని దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న వారికి నోటీసులు అందించాలన్నారు. రాయికల్ పట్టణంలో 1343 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు 25 మంది స్థల యజమానులు ఎల్లారీస్ ద్వారా క్రమబద్ధీకరించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసిల్దార్ ఖయ్యూం, మేనేజర్ వెంకటి, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రవీణ్,ఏఈ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది రజాక్, గంగారెడ్డి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షుని పరామర్శ



## -ఆర్థిక సహాయం అందజేత

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 15 :**

మంథని మండలం అడవిసోమన్ పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి కడారి సాయి చరణ్ మంథని బాలుర గురుకుల పాఠశాల /కళాశాల లో 8వ తరగతి చదువుతున్నాడు. సాయిచరణ్ తండ్రి ఈ నెల 6న అనారోగ్యంతో చనిపోయాడు. విషయం తెలుసుకున్న టీజీపీఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి, మంథని పేరెంట్స్ కమిటీ చైర్మన్ దార మధు, సహాయ కార్యదర్శి కలువల రమేష్ శనివారం బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. ఆనంతరం ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే శుక్రవారం రోజున మంథని గురుకుల ప్రిన్స్ పాల్, ఉపాధ్యాయులు, 8వ తరగతి ఏ, బి సెక్షన్ ల విద్యార్థులు భాదిత కుటుంబాన్ని కలిసి పరామర్శించి క్వింటాలు బియ్యం, నిత్యావసరసరుకులు అందజేశారు.

# టి.బి. వ్యాది సోకిన వారికి పౌష్ఠికాహార దినుసుల పంపిణి

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) మార్చి 15 : పెద్దపల్లి జిల్లాలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించు చున్న నిక్షయ్ శివిర్ 100 రోజుల కార్యక్రమము ద్వారా హైరిస్క్ జనాభా 1,19,746 మంది లక్ష్యం కాగా 122421 (102 శాతం) మందికి టి.బి. స్క్రీనింగ్ చేసి అందులో 12635 మందిని టి.బి. అనుమానితులను గుర్తించడం జరిగినది. అందులో 8,417 మందికి తెమడ పరీక్ష మరియు 12,179 మందికి ఎక్స్ - రే పరీక్ష నిర్వహించగా తెమడ పరీక్ష ద్వారా 220 మందికి మరియు ఎక్స్ - రే ద్వారా 206 మందికి అనగా మొత్తం 426 మందిని క్షయ వ్యాధి సోకిన వారిగా గుర్తించడం జరిగినది. ఇంతకు ముందు గుర్తించిన 74 మందని కలుపుకొని మొత్తం 500 టి.బి. కేసులకు పౌష్టికాహారం కోసం న్యూట్రిషన్ కిట్స్ లను చిన్న తరహా పరిశ్రమల సంస్థ సౌజన్యంతో అభయ ఫౌండేషన్ వారి ద్వారా అందించడం జరుగుతున్నది. ఇట్టి న్యూట్రిషన్ కిట్స్ ను 6 నెలలు లేదా చికిత్స పూర్తి అయ్యే కాలానికి నెలకు సుమారు రూ.750/- విలువ చేసే న్యూట్రిషన్ కిట్ లను స్థానిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రతి నెల అందించడం జరుగుగుతుంది. వీటి యందు ప్రోటిన్ పౌడర్, పల్లిలు, కొర్రలు, పప్పుదినుసులు, బెల్లం, నూనెలు కలవు. ఇట్టి కార్యక్రమమును తేది 15-03-2025 నాడు, ఉదయం 10.30 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గర్రెపల్లి యందలి సమావేశ మందిరంలో ప్రారంబించి గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిదిలోని 64 మంది టి.బి. సోకిన వారికి పంపిణి చేయడమైనది. మిగిలిన వారికి ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అనగా బేగంపేట - 25, ఎలిగేడ్ - 16, గద్దలపల్లి -83,గర్రెపల్లి - 64, జూలపల్లి-25,కమాన్‌పూర్ - 31, కొలనూర్-03 కూనారం - 09, నంది మేడారం-51, ముత్తారం - 23, ఒదేల -20, రాఘవాపూర్ - 42, రాగినేడు - 85, శ్రీరాంపూర్ - 23. లలో పంపిణీ చేయడమైనది అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధి కారి, డా. అన్నా ప్రసన్న కుమారి గారు అన్నారు. ఈ సందర్బంగా టి.బి. కేసులను ఉద్దేశించి మాట్లాడుతూ రోజు మీరు తీసుకునే ఆహారంతో పాటు అదనంగా ఈ పోషకాహారాన్ని తీసుకొని, టి.బి. మందులను క్రమ తప్పకుండా వాడి టి.బి. రహిత జిల్లాగా రూపొందించి టి,బి. రహిత రాష్ట్రంగా మార్చుటకు మన వంతు కృషి చేద్దాము అని అన్నారు.ముఖ్య అతిధిగా డాక్టర్ రాజేశం, జాయింట్ డైరెక్టర్ మరియు రాష్ట్ర టి.బి. ప్రోగ్రామ్ అధికారి గారు, శ్రీ ఫణీంద్ర, చిన్న పరిశ్రమల శాఖ అసోసి యేషన్ సెక్రటరి, శ్రీ బాల చందర్, అభయ పౌండేషన్, అధ్యక్షులు, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి (టి.బి), డా. ఉదయ్ కుమార్, వైద్యాధికారి,ఇతర సిబ్బంది పాల్గోన్నారు.

# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన శీను బాబు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 15 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామం చెందిన నూతన దంపతులను శనివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శీను బాబు ఆశీర్వదించారు. రామగిరి మండలంలోని కల్వచర్ల



గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు, మేకల వ్యాపారి దంపతులు ఒర్రె స్వరూప-సదయ్య యాదవ్ కుమారుడు హైదరాబాదులో ఎక్స వేషన్ (ఆర్కే కన్స్ట్రక్షన్స్) కాంట్రాక్టరుగా పనిచేస్తున్న సందీప్-లక్ష్మీ శ్రావణి వివాహం ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన వధూ వరులను ఆశీర్వదించి, నూతన వస్త్రాల ను అందజేసి, కుటుంబ సభ్యులకు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట కల్వచర్ల కాంగ్రెస్ గ్రామ శాఖ, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.